
# శివమహాపురాణం ప్రశ్నోత్తర మాలిక




గురువుగారి ఆశీస్సుల తో

శ్రీ గురుభ్యోనమః విద్యార్థిని విద్యార్థుల సేకరణ

http://gurujnanam.org/

# విషయం సూచిక

ఋషి ప్రసాదం 3
1. శివ నామములు 6
2. శివయోగం & జీవుడికీ దేవుడికి ఉన్న తేడా 7
3. పంచముఖ పరమేశ్వర రూపం 8
4. శబ్దబ్రహ్మ స్వరూపం, అక్షరలింగ స్వరూపం, లింగారాధన 10
5. రుద్రనామం రహస్యాలు మరియు రుద్రఆరాధన 11
6. గృహస్థు ధర్మాలు 13
7. వారాలు, పూజించవలసిన దేవతలు 14
8. షోడశోపచారములు 15
9. తిధి, మాసముల ప్రాముఖ్యత 17
10. శివారాధన ప్రక్రియ 18
11. శివధర్మాలు 20
12. భస్మధారణ మరియు భస్మవిశిష్టత 22
13. రుద్రాక్ష మహిమ 23
14. నమస్కారములు 25
15. పంచాక్షరీ వివరణ 26
16. అమృత ధర్మమైన భక్తి 27
17. పరతత్త్వమైన మోక్షం & పశుపతి నాయనారు 28
18. ఉపమన్యు చరిత్ర 29
19. మూర్తులు ఎందుకు /సాధారణ శివారాధన 30
20. దక్షిణామూర్తి స్వరూపం 31
21. శివ స్వరూపాల వివరణ 33
22. శైవ సిద్ధాంతాలు, తెలుగు భాష గొప్పతనం, పాశుపత యోగం 35
23. అష్టమూర్తితత్త్వము 36
24. నటరాజ స్వామి తత్త్వం 37
25. నటరాజ స్వామి గురుంచి శాస్త్రవేత్తల అనుభవాలు 39
26. త్రిపురాసుర సంహారం 41
27. శివ పదం 43

## ఋుషి ప్రసాదం

**1) బ్రహ్మ మంత్రము - Brahma Mantra**
శ్రీ భగవతే హిరణ్యగర్భాయ నమః

**2) విష్ణుమూర్తి ఉపదేశించిన మంత్రం - Lord Vishnu's Upadesam**
శ్రీ శివాయ నమ: శుభం శుభం కురు కురు నమః శివాయ శ్రీ

**3) భస్మధారణప్పుడు పఠించవలసిన మంత్రము - Bhasma Dhaarana Mantra**
ఈశానతే తత్పురుషాయ నమః ఘోరాయ సదా।
వామదేవ నమస్తుభ్యం సద్యోజాతాయ వై నమః।

**4) దక్షిణామూర్తి మంత్రము - Dakshina Moorthi Mantram**
గురవే సర్వలోకానాం భిషజే భవ రోగిణాం |
నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః||
ఓం నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే|
నిర్మలాయ ప్రశాంతాయ దక్షిణా మూర్తయే నమః||

**5) పరమ మంత్ర సామ్రాట్ - Parama Mantra Samrat**
శివాయ గురవే నమః

**6) శ్రీ అమృతేశ్వర మూర్తి - Amruteswara Murthy Mantram**
శ్రీ అమృతేశ్వరాయ నమః శివాయ

**7) మార్గబంధు - Marga Bandhu**
శ్రీ మార్గ బంధవే నమః

**8) సూర్య మంత్రం - Surya Mantram**
సౌర మండలం మధ్యస్థం, సాంబం సంసార భేషజం
నీలగ్రీవం విరూపాక్షం నమామి శివమవ్యయం

నమః శివాయః సాంబాయ సగణాయ ఆది హేతవే
రుద్రాయ విష్ణవే తుభ్యం బ్రహ్మణే సూర్యమూర్తయే.

**9) వీరభద్ర మంత్ర – Veerabhadra Mantram**
జటాజూట శక్తి సముదాయాం విద్యామార్గం శ్రీ వీరభద్ర
శ్రీ వీరభద్రాయ నమః శివాయ

**10) వాస్తు దోష నివారణ - Vastu Dosha Nivarana**
శ్రీ రుద్రాయ నమః

**11) అన్నపూర్ణా దేవి - Annapoorna Devi**
అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణవల్లభే
జ్ఞానవైరాగ్యసిద్ధ్యర్థం భిక్షాం దేహి చ పార్వతి

**12) శ్రీ వైద్యనాధ మంత్రం రోగ నివారణ - Sri Vaidhyanadha Mantram**
శ్రీ బాలాంబికేశాయనమః
శ్రీ వైద్యేశాయ నమః
శ్రీ భవరోగహరాయనమః
శ్రీ మృత్యుంజయాయనమః

**13) అష్టమూర్తి నామాలు - Ashta moorthi Mantram**
శర్వాయ క్షితి మూర్తయే నమః
భవాయ జల మూర్తయే నమః
రుద్రాయ అగ్ని మూర్తయే నమః
ఉగ్రాయ వాయు మూర్తయే నమః
భీమాయ ఆకాశ మూర్తయే నమః
ఈశానాయ సూర్య మూర్తయే నమః
మహా దేవాయ చంద్ర మూర్తయే నమః
పశుపతయే యజమాన మూర్తయే నమః

**14) ప్రదక్షిణ చేసేటప్పుడు పఠించవలసిన మంత్రం - Pradakshina mantra**
యాని కానిచ పాపాని, జన్మాంతర కృతానిచ|
తాని తాని ప్రణశ్యన్తి ప్రదక్షిణం పదే పదే||

**15) క్షుర కర్మ మంత్రం - Kshura karma**
ఆనర్తో హిచ్ఛత్రః పాటలీ పుత్రో అదితిర్దితిః
శ్రీశః క్షౌరౌ స్మరణాదేషాం దోషానశ్యంతి నిశ్శేషాః

**16) నటరాజమూర్తి శ్లోకం - Nataraja Murthi Slokam**
ధనలిపితహితం కించిత్ ధృత్ చర్యక్, చాకుంచాయనంద నృత్యం.
కలయతి వరదం కుంచితాంగం భజేహం.
ధర్మం దత్త్వా జనానామం డమరుకనినదైహి
అర్ధమప్వయగ్నినాయహ, కామం దత్త్వా అభయేన,స్వపదసరసిజం,
మోక్షరూపం పుమర్థాం నిత్యం లోకాన్, సమస్తాన్
అవతి నటపత హిః నాయకాహః చిత్ సభాయాహ

**17) నామాష్టకయోగం - Pashupaasha yogastakam**

శివో మహేశ్వరశ్చైవ రుద్రో విష్ణుః పితామహః
సంసారవైద్య స్సర్వజ్ఞః పరమాత్మేతి ప్రతిపాదకమ్.

శ్రీ శివాయ నమః
శ్రీ మహేశ్వరాయ నమః
శ్రీ రుద్రాయ నమః
శ్రీ విష్ణవే నమః
శ్రీ పితామహాయ నమః
శ్రీ సంసార వైద్యాయ నమః
శ్రీ సర్వజ్ఞయా నమః
శ్రీ పరమాత్మనే నమః

ఇవి పఠించేటప్పుడు అర్ధనారీశ్వర రూపాన్ని ధ్యానించాలి

**18) అనాయాస మరణం కొఱకు - For anayasa maranam**

అనాయాసేన మరణం
వినాదైన్యేన జీవనం
దేహి మే కృపయా శంభో
త్వయి భక్తిం అచంచలం

# 1. శివ నామములు



1. శివ పురాణం ప్రవచనం ఎక్కడనుంచి సేకరించారు?
జ. పురాణాలు, ఆగమాలు, స్తోత్రాలు,మంత్రములు, గ్రంథములు, ఆసేతు హిమాచలం, భక్తుల జీవితం,క్షేత్ర మహిమలు, భక్తులమాటలు నుండి సేకరించారు.

2. శృతి జీవ రత్నం ఏమిటి?
జ. శృతి జీవ రత్నం అంటే శివ పంచాక్షరి. ఇది వేదం యొక్క హృదయంలో దాగి ఉన్నది.

3. శివ అనే నామానికి ఎన్ని అర్థాలు ఉన్నాయి?
జ. రెండు అర్థాలు. (i)సాహిత్య /శబ్ద అర్థం (ii) మంత్ర అర్థం

4. శివ నామానికి అర్థాలు ఏమిటి?
జ. మంగళం, శుభం, భద్రం, కళ్యాణం, శ్రేయస్సు, క్షేమం, మోక్షం, శుద్ధం,శాంతం, విశ్రాంతిదాయకుడు

5. శివ నామానికి ఉన్న మంత్రం అర్థం ఏమిటి?
జ. శకారం –పరమాత్మ; ఇకారం – శక్తి, వకారం- అమృతబీజం
శివ- మంత్రము పరమాత్ముని అమృతశక్తి.

6. శుద్ధమైన వాడు అన్న నామానికి అర్థం ఏమిటి?
జ. శుద్ధమైన వాడు - దోషములు లేని వాడు.

7. “ఉండువాడు" అన్న నామానికి అర్థం వివరించండి
జ. ఉండువాడు అనగా శితే ఇతి శివః -ఎప్పటికి ఉండే వాడు అని అర్థం.

## 2. శివయోగం & జీవుడికీ దేవుడికి ఉన్న తేడా

1. జీవునిలో ఉన్న మాలిన్యములు (మలములు) ఎన్ని రకములు? జీవుడికి శివునికి తేడా ఏమిటి? జీవుడు శివోహం ఎప్పుడు అవుతాడు?
జ. ఆనవ మలము, కార్మిక మలము, మాయక మలములు. ఈ మూడు మాలిన్య ములు లేనివాడు శివుడు. జీవుని లో ఈ మూడు మాలిన్యములు తీసివేస్తే శివుడు, అప్పుడు జీవుడు శివోహం అవుతాడు.

2. కార్మిక మాలిన్యం అంటే ఏమిటి? ఏ మాలిన్యం వలన ఏ దోషాలు అంటుతాయి?
జ. మనము చేస్తున్న పనుల వలన వచ్చే మాలిన్యము కార్మిక మాలిన్యము. ఏ పని చేస్తున్నా ఏదో ఒక అహంకారం, ఏదో కావాలని తపన వలన దోషాలు అంటుతాయి.

౩. శాంతం అంటే ఏమిటి?
జ. మూడు అవస్థలు - మెలకువ, స్వప్న, గాఢ, నిద్ర (ఈ ౩) దాటి పైన స్థితియే శాంతం.

4. తురీయ స్థితి అంటే ఏమిటి? ఆది ఎలా పొందగలరు?
జ. జగత్తు ౩ అయితే, బ్రహ్మము నాలుగవది. ఆ నాలుగవ స్థితి తురీయ స్థితి, ఈ స్థితి ధ్యానము ద్వారా పొందగలరు. చైతన్యము లేకపోతే ఈ మూడు అవస్థలు (మెలకువ,స్వప్న, గాఢ నిద్ర) లేవు. కానీ చైతన్యానికి ఈ మూడు లేవు. ఆ చైతన్యమే శివుడు. ఆ తురీయ స్థితియే Ultimate స్థితి. తురీయ స్థితి శివం.

5. శివ యోగము అంటే ఏమిటి? జీవుడు మోక్షము ఎలా పొందగలడు?
జ. శివుని పొందే యోగమే శివ యోగము. ఎవరి మనస్సు ఎప్పుడు శివుని తో కలిస్తే అదే మోక్షము. శివ ప్రాప్తికి శివ యోగము అవసరం. ఎవరి మనస్సు శివుని తో కలిసి ఉంటుందో వారు ఇక్కడే మోక్షము పొందుతారు.

6. శివ యోగము ఎన్ని విధములు? అవి ఏమిటి?
జ. శివ యోగము 5 విధములుగా ఉంటుంది. అవి శివజ్ఞానము, శివభక్తి, శివధ్యానము, శివార్చన, శివ వ్రతం.

7. ఆరాధన ఏ మూడిటితో చేయాలి?
జ. మనసు, మాట, శరీరము ఈ మూడిటితో చెయ్యాలి.

8. ఎటువంటి శుద్ధి శివార్చన అవుతుంది?
జ. శరీర శుద్ధి, బాహ్య శుద్ధి, మనసు శుద్ధి ఈ మూడిటితో చేసేది శివార్చన అవుతుంది.

## 3. పంచముఖ పరమేశ్వర రూపం



1. పరమేశ్వరుడు సృష్టి ఆరంభం లో సృష్టి చెయ్యాలని ఎవరి రూపం లో గోచరించారు?
జ. నారాయణ రూపం

2. బ్రహ్మదేవుడు, నారాయణుడి మధ్య వివాదంలోవారు ఉపయోగించిన అస్త్రాలు ఏమిటి?
జ. బ్రహ్మ దేవుడు మహేశ్వర అస్త్రం, నారాయణుడు పాశుపత అస్త్రం.

3. బ్రహ్మదేవుడు, నారాయణుడి మధ్య వివాదం ఎందుకు వచ్చింది?
జ. ఎవరు ఎవరిని సృష్టించారనే విషయం మీద.

4. అకాల ప్రళయం సంభవించినప్పుడు దేవతలు ఎవరిని ప్రార్థించారు?
జ. కైలాస వాసిని

5. అకాల ప్రళయం ఎందుకు సంభవించింది?
జ. బ్రహ్మదేవుడు, నారాయణుడు వివాదం లో ఉపయోగించిన అస్త్రాల వలన

6. శివుడు ఏ విధంగా ఆవిర్భవించాడు?
జ. ఆద్యంతమూ లేని అగ్ని స్తంభంగా.

7. అగ్ని స్తంభం యొక్క తుది తెలుసుకోటానికి బ్రహ్మదేవుడు ఏ రూపం ధరించాడు?
జ. హంస రూపం.

8. అగ్ని స్తంభం యొక్క మూలం తెలుసుకోటానికి నారాయణుడు ఏ రూపం ధరించాడు?
జ. వరాహ రూపం.

9. అగ్ని స్తంభం యొక్క తుది తెలుసుకోలేక పోయిన బ్రహ్మ ఎవరి చేత అబద్ధ సాక్ష్యం చెప్పించాడు?
జ. మొగలి పువ్వు చేత.

10. అగ్ని స్తంభం నుండి పరమేశ్వరుడు ఏ రూపం తో బయటకి వచ్చాడు?
జ. పంచ ముఖాలతో, పది చేతులతో, తెల్లని రూపంతో.

11. శివుడి మొట్ట మొదటి రూపం ఏమిటి?
జ. పంచముఖ పరమేశ్వర రూపం

12. కాలభైరవ రూపం ఎక్కడ నుండి ఉద్భవించింది?
జ. పంచముఖ పరమేశ్వరుడి ఆజ్ఞాచక్ర స్థానం నుండి, ఆయన కోపం తో కనుబొమలు ముడి వేయగా దాని మధ్య నుండి.

13. బ్రహ్మ దేవుడి పై తలకాయను ఎందుకు, ఎవరు గిల్లి వేశారు?
జ. కాలభైరవ రూపం తో ఉన్న పరమేశ్వరుడు. తుది తెలుసుకోకుండా చూసాను అని అబద్దం చెప్పిన కారణంగా.

14. మొగలి పువ్వు శివ పూజ కు ఎందుకు పనికి రాదు?
జ. అబద్ధ సాక్ష్యం చెప్పిన కారణంగా.

15. బ్రహ్మ పూజకి ఎందుకు పనికి రాడు?
జ. అబద్ధం చెప్పిన కారణంగా.

16. పంచకృత్యాలు ఏమిటి?
జ. సృష్టి, స్థితి, సంహార, తిరోధాన, అనుగ్రహం

17. పంచ కృత్యాలు చేసేటప్పుడు పరమేశ్వరుడు ఏ ఏ రూపాలలో ఉంటాడు?
జ. సృష్టి - బ్రహ్మ, స్థితి - విష్ణువు, సంహారం - రుద్రుడు, తిరోధానం - మహేశ్వరుడు, అనుగ్రహం -సదాశివుడు

18. పంచ ముఖాల పేర్లు ఏమిటి?
జ. సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశాన.

19. బ్రహ్మ విష్ణువులకి పరమేశ్వరుడు ఉపదేశించిన మంత్రం ఏమిటి?
జ. పంచాక్షరి మంత్రం. పంచముఖాల నుండి ఒక్కో అక్షరం తో ఐదు అక్షరాల మంత్రం ఉపదేశించారు.

20. శబ్ద లింగం అని దేనిని అంటారు?
జ. ఓంకారాన్ని, సాహిత్య అర్థం లేని నాదశక్తి కాబట్టి.

21. సూక్ష్మ ప్రణవం, స్థూల ప్రణవం అని వేటిని పిలుస్తారు?
జ. ఓంకారాన్ని సూక్ష్మ ప్రణవం అని, పంచాక్షరి ని స్థూల ప్రణవం అని, పరమేశ్వరుడిని ప్రణవ స్వరూపం అని అంటారు.

22. మొట్టమొదటి అగ్ని లింగాన్ని ఆరాధించింది ఎవరు?
జ. బ్రహ్మ, విష్ణువులు

23. ఇంద్రునికి, బృహస్పతికి ఏ ధాతులింగం ఆరాధనకి ప్రసాదింపబడింది?
జ. ఇంద్రునికి మణిమయ లింగం, బృహస్పతి కి పుష్యరాగ లింగం.

## 4. శబ్దబ్రహ్మ స్వరూపం, అక్షరలింగ స్వరూపం, లింగారాధన

1. ఋషి అంటే ఎవరు?
జ. దర్శనశక్తి ఇంద్రియాలతో చూడలేని సత్యాలని తపస్శక్తి ద్వారా చూడగలిగేవాడు.

2. ఋషి సారసత్తముడు ఎవరు?
జ. శబ్ద బ్రహ్మను దర్శించి, ఉపాసన చేసి పరబ్రహ్మతత్త్వము పొందిన ఋషిని సారసత్తముడు అంటారు.

౩. మూలప్రకృతి అనగా ఏమి?
జ. త్రిగుణములు ప్రపంచములో పరుచుకోకముందు త్రిగుణసామ్య స్థితిలో ఉండేదానిని మూలప్రకృతి అంటారు.

4. శివుని శరీరంలో ఎడమ కన్ను, హృదయము, దేనిని తెలియచేస్తాయి?
జ. ఎడమ కన్ను – ఇకారము
హృదయం - మకారము

5. పరమాత్ముడి నుండి శబ్దబ్రహ్మ కనపడగానే 5 కళలతో కూడినటువంటి రూపం ఏది?
జ. నమః శివాయ.

6. లింగార్చన సకామభావనతో చేస్తే ప్రయోజనం ఏమిటి? నిష్కామ భావనతో గాని చేస్తే ప్రయోజనం ఏమిటి?
జ. సకామ - ఇహలోక సుఖాలు, నిష్కామ - మోక్షము.

7. ఋషులు, విప్రులు పూజించే లింగం ఏది?
జ. పార్థివ లింగం.

8. మానుష, సిద్ధ, దైవ లింగములు ఏవి?
జ. మనుషులు ప్రతిష్ఠించినవి మానుషలింగములు.
ఋషులు, దేవతలు ప్రతిష్ఠించినవి సిద్ధలింగాలు. ఉదా||అమరావతి, శ్రీకూర్మం
స్వయంభూలింగాలు దైవ లింగాలు ఉదా|| జ్యోతిర్లింగాలు, పంచభూత లింగాలు

## 5. రుద్రనామం రహస్యాలు మరియు రుద్ర ఆరాధన

1. రుద్ర నామానికి అర్థం ఏమిటి?
జ. రోదనము కలిగించువాడు, కరిగించువాడు, నమస్కరించిన వారి దుఃఖం పోగొట్టేవాడు రుద్రుడు.

2. రుద్ర నామానికి తత్త్వపరమైన అర్థం ఏమిటి?
జ. 'ర'కారం అగ్ని బీజం (పంచ భూతాల్లో ఒకటి అయిన అగ్ని కాదు, ఇది అన్నిటికీ మూలం అయిన చిదగ్ని), 'ద'కారం సోమ తత్త్వం, వెరసి అమ్మ, అయ్యా కలిపితే రుద్ర తత్త్వం.
(అగ్నీసోమాత్మకం జగత్)

3. రుద్రుడు ఎవరి ధ్యానానికి తొందరగా దర్శనం ఇచ్చాడు?
జ. ఋషులు ధ్యానానికి కూర్చోగానే వెంటనే దర్శనం ఇచ్చాడు.

4. రుద్రుడు ఎక్కడనుండి ఆవిర్భవించాడు?
జ. బ్రహ్మ గారి భ్రూ మధ్య స్థానం నుండి ఆవిర్భవించాడు

5. రుద్రులు ఎంతమంది? వారు ఎవరు?
జ. ఏకాదశ రుద్రులు- కపాలి, పింగళుడు, భీముడు, చండుడు, భవుడు, విరూపాక్షుడు, విలోహితుడు, శాస్త, అజాపత్, శంభుడు, అహుర్బుధ్న్యుడు.

6. వైద్యనాధ మంత్రం ఏమిటి?
జ. శ్రీ బాలాంబికేశాయ నమః
శ్రీ వైద్యేశాయ నమః
శ్రీ భవరోగహరాయ నమః
శ్రీ మృత్యుంజయాయనమః.

7. లింగములు ఎన్ని రకములు అవి ఏవి?
జ. మూడు రకములు 1 మానుష లింగములు 2 సిద్ధ లింగములు 3 స్వయంభూ లింగములు.

8. రుద్ర ఆరాధన ఎన్ని రకాలు? అవి ఏవి?
జ. 1) పంచాక్షరీ జపం 2) శివకార్యాలు శివప్రీతిగా చెయ్యడం 3) శివక్షేత్రాలు దర్శించడం, మంత్రజపం.

9, శివ గంగ అంటే ఏమిటి?
జ. శివక్షేత్రాలలో ఉన్న జలం.

10. శివకార్యాలు అంటే ఏమిటి?
జ. శివునికోసం పూలు సమకూర్చడం. ఆలయాలు శుభ్రపరచడం శివునికోసం చేసేప్రతిపని కూడా శివకార్యమే.

11. క్రియా యోగం మరియు చర్యా యోగం అంటే ఏమిటి?
జ. శరీరం ఉపయోగించి ఆలయాలు శుభ్రపరచడం పూలుకోయడం లాంటివి చర్యా యోగం. జపం, ధ్యానం, పూజ లాంటివి క్రియా యోగం

12. రుద్రారాధన వల్ల ఏమి జరుగుతుంది?
జ. రుద్రారాధన వల్ల కార్మిక, మాయిక మలములను తొలగించుకోవచ్చు.

13. క్షేత్రాలకి వెళ్ళినప్పుడు చెయ్యవలసిన విధులు ఏమిటి?
జ. తీర్థ విధులు మరణించిన పెద్దవారిని ఉద్దేశించి చెయ్యాలి.

14. మనం చేసేకర్మలలో ఎన్ని భాగాలూ ఉంటాయి? అవిఏవి? అవి ఎలా పోగొట్టుకోగలం?
జ. మనం చేసే కర్మలు మూడు భాగాలుగా ఉంటాయి. అవి బీజ వృద్ధి, భోగ, అంశ. వీటిని రుద్రారాధన ద్వారా పోగొట్టుకోగలము.

15. క్షేత్రానికి వెళ్ళినపుడు చెయ్యకూడని పనులు ఏమిటి?
జ. ఇతరులను నిందించకూడదు, తిట్టకూడదు.






## 6. గృహస్థు ధర్మాలు

1. లింగ పూజలు ఎన్ని విధములు?
జ. స్థిర (అచల లేదా ప్రతిష్టితమైన లింగములు) 2. చల లేదా చర - ఇళ్లలో చేసే లింగార్చన

2. ఎటువంటి లింగం లో ఆవాహనాదులు చెయ్యకుండానే శివుడు ఉంటాడు?
జ. బాణ లింగంలో

3. బాణ లింగాలు ఎక్కడ దొరుకుతాయి?
జ. నర్మదా నదిలో

4. శివలింగములు ఎన్ని రకములు?
జ. మానుషం, ఆర్షం, దైవం

5. శివాలయం లో ఉండే నీటిని ఏమి అనాలి?
జ. శివగంగ

6. క్షేత్రాలలో ఉండాల్సిన లక్షణములు ఏంటి?
జ. సదాచారం, సత్ప్రవర్తన, సద్భావన, దయతో ఉండుట

7. మన కర్మలకి ఉండే మూడు అంశలు ఏవి?
జ. బీజాంశ, వృద్ధ్యంశ, భోగాంశ

8. ప్రతి క్షణం సాధనకి వినియోగించాల్సిన మానవ జన్మ యొక్క ముఖ్య కర్తవ్యం ఏమిటి?
జ. అస్సలు పాపం చెయ్యకుండా ప్రయత్నించడం, ఈశ్వరారాధన కోసమే ఎల్లప్పుడూ జీవించడం.

9. గృహస్థు ధర్మం ప్రకారం ఏ సమయం లో నిద్ర లేవాలి?
జ. ఉషః కాలములో (3.30 AM తరువాత, సుర్యోదయానికి ముందర). ఇది రోగ హరణ కాలము.

10. గృహస్థు ధర్మాల్లో ధనం ఎలా సంపాదించాలి అని చెప్పారు, దాని వల్ల లాభం ఏంటి?
జ. శాస్త్ర విహితమైన కర్మ ద్వారానే ధనం సంపాదించాలి. దీనినే అర్ధశౌచం అంటారు. ఇటువంటి ధనం తో బతికితేనే వైరాగ్యం వస్తుంది.

11. కాయిక యజ్ఞం అనగా ఏమిటి? దానికి ఉదాహరణలు ఏవి?
జ. శరీరం తో చేసేది కాయిక యజ్ఞం.
ఉదా||ఉపవాసాదులు చెయ్యటం, క్షేత్రములు దర్శించటం.

12. మానసిక పాపం ఎలా పోతుంది?
జ. ధ్యానముతో

13. బ్రాహ్మణ జన్మ లభించినవారికి ఎటువంటి ధనం ఉత్తమం అని చెప్పబడింది?
జ. గురు దక్షిణ ద్వారా లభించినది

14. బ్రాహ్మణుడికి అపవిత్రుల ద్వారా ధనం లభిస్తే ఏమి చెయ్యాలి?
జ. సముద్రం లో పారవేయాలి

## 7. వారాలు, పూజించవలసిన దేవతలు

1. ఏడు రోజులకు అధిపతి ఎవరు?
జ. సూర్యభగవానుడు.

2. ఆదివారానికి గ్రహదేవత & అధిదేవత ఎవరు?
జ. గ్రహదేవత సూర్యుడు, అధిదేవత శివుడు

3. ప్రమాదాలు దాటించే దేవత ఎవరు? ఆ దేవత వారం ఏది?
జ. కుమారస్వామి.మంగళవారం

4. బ్రహ్మను ఆరాధించవలసిన మంత్రము ఏది?
జ. శ్రీ భగవతే హిరణ్యగర్భాయనమః.

5. బ్రహ్మకి వేదములు ఇచ్చిన రూపం ఏది?
జ. దక్షిణామూర్తి రూపం.

6. దేవతారాధనలు ఎన్ని విధములుగా ఉంటుంది?
జ. 4 విధములు. మంత్రము, దానము, తపస్సు, సమారాధన.

7. క్షుర కర్మలు చేసుకోకూడని రోజు ఏది? చేసుకుంటే పరిస్కారం మంత్రము ఏది?
జ. ఆదివారము.ఆవర్తనో అహిచ్ఛత్రో పాటలీపుత్రో జనార్దనః.

8. శనివారం నివేదించవలసిన పదార్ధము ఏది?
జ. నువ్వులతో చేసిన పదార్ధము.

9. యజ్ఞాలు ఎక్కడ చేస్తే ఎక్కువ ఫలితము వస్తుంది?
జ. పుణ్యతీర్ధాలలో చేస్తే

10. వేటిని సప్త గంగలు అంటారు?
జ. గంగ, గోదావరి, కావేరి, యమునా, తామ్రపర్ణి, సింధు, రేవానది.

## 8. షోడశోపచారములు

1. పరమేశ్వర పూజ లో ఎన్ని ఉపచారములు ఉన్నాయి? అందులోప్రధానమైనవి ఎన్ని?
జ. అరవై నాలుగు ఉపచారములు ఉన్నాయి ప్రధానమైనవి పదహారు.

2. పూజ లో ముఖ్యమైన పంచ ఉపచారములు ఏవి?
జ. పుష్పం, గంధం, ధూపం, దీపం, నైవేద్యం సమర్పణ.

౩. పంచ ఉపచారములలో ఒక్కొక్క టి ఏ తత్త్వాన్ని చెప్తోంది?
జ. గంధం - పృథ్వీ తత్త్వం, పుష్పం - ఆకాశ తత్త్వం, దీపం- అగ్ని తత్త్వం, ధూపం - వాయు తత్త్వం, నైవేద్యం - అమృత తత్త్వం.

4. శివార్చనలో ముఖ్యమయిన ఉపచారము ఏది?
జ. అభిషేకం.

5. అభిషేకం చేయడం వల్ల ఏమవుతుంది?
జ. ఆత్మశుద్ధి.

6. గంధం సమర్పణతో ఏమవుతుంది
జ. పుణ్యం వస్తుంది.

7. ధూప సమర్పణ వల్ల ఏమి ప్రయోజనం?
జ. ధూప సమర్పణ వల్ల అర్థ ప్రాప్తి కలుగుతుంది.

8. దీపం సమర్పణం వల్ల ఏమి జరుగుతుంది?
జ. దీపం సమర్పణం వల్ల అజ్ఞానం తొలగుతుంది. దీపేన సాధ్యతే సర్వం.

9. ధూప దీపాల మధ్య శివ లింగాన్ని ఏఏ కాలాములలో చూస్తే ఏమి ఫలం కలుగుతుంది?
జ. ప్రాతః కాలం లో చూస్తే స్వర్గ ఫలం, మధ్యాహ్నం చూస్తే యజ్ఞ ఫలం, సాయంత్రం చూస్తే మోక్ష ఫలం.

10. దీపములలో ఏ దీపములు శ్రేష్ఠము?
జ. నేతి దీపం, నువ్వుల నూనె దీపం

11. అపమృత్యువు తొలగడానికి ఎటువంటి దీపం సమర్పించాలి?
జ. మూడు రంగుల దారాన్ని 7 పేటలుగా చేసి మట్టి ప్రమిదలో ఆముదం వేసి దీపం పెడితే అపమృత్యువు తొలిగి పోతుంది.

12. నేతినైవేద్యం సమర్పించడం వల్ల ఏమి జరుగుతుంది?
జ. ఆయుష్షు, తృప్తి కలుగుతాయి.

13. తాంబూలం సమర్పించడం వల్ల ఏమి జరుగుతుంది?
జ. తాంబూలం సమర్పించడం వల్ల భోగం వస్తుంది.

14. అర్చనాదులు ఎప్పటి వరుకు చెయ్యాలి?

జ. శరీర బాహ్య స్పృహ ఉన్నంతవరకు చెయ్యాలి.

15. పుణ్యం అంటే ఏమిటి?
జ. ఏ కర్మ వల్ల పవిత్రులము అవుతామో అది పుణ్యం.



కాలాంతక రూపం



శ్రీ కాలభైరవ స్వామి

## 9. తిథి, మాసముల ప్రాముఖ్యత

1. రథసప్తమి ఏ రోజు చేసుకుంటాము?
జ. మాఘమాసము శుక్ల పక్ష సప్తమి తిథి రోజు.

2. అమ్మవారి ఆరాధనకు విశిష్టమైన మాసము, వారం, నక్షత్రము, తిథి ఏది?
జ. చైత్రమాసం (కర్కాటక సంక్రమణంలో),మృగశిర నక్షత్రం, సోమవారం, నవమి తిథి.

౩. ఏకాదశి, ద్వాదశి తిథులకు అధిపతి ఎవరు?
జ. యముడు ఏకాదశికి, విష్ణువు ద్వాదశికి అధిపతులు.

4. విష్ణువు వామన అవతారంగా వచ్చిన రోజు ఏది?
జ. భాద్రపద మాసం, ద్వాదశి తిథి, శ్రవణా నక్షత్రం.

5. శివారాధకి ముఖ్యమైన నక్షత్రం ఏది?
జ. ఆరుద్ర నక్షత్రం.

6. ఎన్ని రకాల ప్రదోషాలు ఉన్నాయి?
జ. ౩ రకాలు. 1 నిత్య ప్రదోషము 2 పక్ష ప్రదోషము ౩ మాస ప్రదోషము.

7. లింగావిర్భావము ఏ మాసము, ఏ నక్షత్రము నాడు జరిగింది?
జ. మార్గశీర్ష మాసము, ఆరుద్ర నక్షత్రము.

8. కార్తీక మాసంలో మంగళవారం నాడు ఏ దానము చేస్తే శ్రేష్ఠము?
జ. దీపదానం చేస్తే శ్రేష్ఠము.

9. పంచోదకం అంటే ఏమిటీ?
జ. గోమయం, గోజలం, క్షీరం, గోనెయ్యి, పెరుగు ఈ 5 కలిపినదానిని పంచోదకం అంటారు. ఈ పంచోదకం తో శివుడికి అభిషేకం చేస్తారు.

10. శివుడికి మనల్ని మనం సమర్పణ చేసుకోవాలాంటి భక్తితోపాటు ఉండవలసిన. ముఖ్యమైన లక్షణం ఏది?
జ. శ్రద్ధ.

## 10. శివారాధన ప్రక్రియ

1. శివారాధన ఎందుకు చేయాలి?
జ. శివారాధన వలన భోగము మోక్షము వస్తాయి.

2. ప్రకృతి పరమేశ్వరులను  ఏ రూపములో ఆరాధిస్తున్నాము?
జ. శివలింగ రూపములో

3. శివ స్వరూపము చూడటానికి మార్గములు?
జ. నిర్గుణ ఉపాసన, సగుణ ఉపాసన, సూర్యారాధన

4. సూర్యారాధన ఏ విధముగా చెయ్యాలి?
జ. సూర్యుని ఒక మహాలింగముగా భావన చేసి తేజోమయమైన జ్యోతిర్లింగ మద్యంలో
హిరణ్మయ రూపంతో ఉన్న పరమేశ్వరుని ధ్యానించాలి.

5. సంధ్యా సమయంలో  సూర్యమండలంలో పరమేశ్వరుని ధ్యానిస్తూ ఏ మంత్రము చదువుకోవచ్చు?
జ. నమః శివాయః సాంబాయ సగణాయ ఆదిహేతవే
రుద్రాయ విష్ణవే తుభ్యం బ్రహ్మణే సూర్యమూర్తయే.

6. పరమేశ్వరుని స్వరూపాలలో ఆరాధించవలసిన ఆరు లింగములు?
జ. ధ్వని లింగము, నాదలింగము, బిందులింగము, మకారలింగము, ఉకారలింగము, అకారలింగము

7. ధ్వనిలింగము అంటే ఏమిటి?
జ. ఓంకారము

8. నాదలింగములు ఏవి?
జ. స్వయంభూ లింగములు నాదలింగములు. శ్రీశైల మల్లికార్జునుడు, కాశీ విశ్వనాధుడు, ఉజ్జయిని మహాకాళుడు వంటి స్వయంభూ లింగములు నాదలింగములు.

9. బిందులింగము అంటే ఏమిటి?
జ. పంచాక్షరీ యంత్రము, దక్షిణామూర్తి యంత్రము, మృత్యుంజయ యంత్రము, స్త్రీ యంత్రము వంటి యంత్రములు రూపములో శివారాధన చేస్తే బిందు లింగము అని పేరు.

10. మకారలింగములు ఏవి?
జ. ప్రతిష్ట చేసిన లింగములు మకారలింగములు.

11. ఉకారలింగములు ఏవి?
జ. ఊరేగింపునకు ఉపయోగించే లింగములు ఉకార లింగములు.

12. అకార లింగము అంటే ఏమిటి?
జ. శివజ్ఞానాన్ని, శివమంత్రాన్ని, శివదీక్షని ఏ గురువు ద్వారా పొందుతామో ఆ గురువు
అకారలింగము.

13. ప్రకృతి అష్టకము అనగా ఏవి?
జ. మూలప్రకృతి, బుద్ధి, అహంకారము, పంచతన్మాత్రములు (శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ)

14. చండాధికారం  ఎక్కడ ఉంటుంది?
జ. మానవులు ప్రతిష్ఠ చేసిన శిలాలింగములందు ఉంటుంది.

15. శివారాధనకు ప్రధానమైనవి?
జ. బిల్వము, మారేడు.

16. ఐదు రకముల బిల్వములు ఏవి?
జ. తులసి, మారేడు, నిర్గుండి (వావిలి), జంజీర (నిమ్మదళము), అమలకం (ఉసిరిక)

17. శివ దీక్ష తీసుకున్నవారు ప్రధానంగా చేయవలసినవి?
జ. భస్మ ధారణ, రుద్రాక్ష ధారణ.

18. జీవులకు సర్వ విధములైన శుద్ధికి హేతువులు ఏమిటి?
జ. భస్మము, రుద్రాక్ష, శివనామము.

## 11. శివధర్మాలు

1. లింగ రూపంలో అర్చిస్తున్నప్పుడు భగవంతుడిని ఏమని కోరాలి?
జ. అవరోధాలు పోవాలని.

2. లింగార్చన ఎవరు చెయ్యాలి?
జ. అన్ని జాతులవారు, బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు.

3. స్త్రీలు లింగారాధన చెయ్యవచ్చా?
జ. చెయ్యవచ్చు.

4. నివృత్తిమార్గంలో ఉన్నవారు ఏ లింగారాధన చెయ్యాలి?
జ. పాదరసలింగం.

5. అన్ని లింగాల్లోకెల్ల శ్రేష్టమైన లింగం ఏది?
జ. పృథ్వి లింగం.

6. వెండి లింగం పూజ చెయ్యడం వల్ల వచ్చే ఫలితం ఏది?
జ. ఐశ్వర్యం

7. శివనైవేద్యం భక్షణ చేయవచ్చా? తినకపోవడం వల్ల ఏమి జరుగుతుంది?
జ. చెయ్యవచ్చు. పాపాలను సంక్రమించి నరకాని పోతారు.

8. శివనైవేద్యం తినడం వల్ల ఏమి జరుగుతుంది?
జ. యజ్ఞ, యాగాది క్రతువులు చేసిన పుణ్యఫలం వస్తుంది.

9. శివ నైవేద్యం తినడం వల్ల క్రమంగా ఏమవుతుంది?
జ. జ్ఞాన వైరాగ్యాలు వస్తాయి.

10. తీర్థం ఎలా తీసుకోవాలి?
జ. భక్తితో, శ్రద్ధతో 4 మడతలవస్త్రం చేతిలో పెట్టుకుని, శిరస్సుకి తాకించి తీసుకోవాలి

11. ప్రసాదాన్ని ఎలాతీసుకోవాలి? ఎలా చూడకూడదు?
జ. ప్రసాదాన్ని కళ్ళకద్దుకుని తీసుకోవాలి. పదార్థంలా చూడకూడదు.

12. చండుడికి ఎక్కడ అధికారం వుంటుంది తన ప్రసాదానికి? ఏ శివాలయాలలో?
జ. మానుష, సిద్ధ, శిలా లింగాలు ఉన్న ఆలయాలలో.

13. ప్రసాదాన్ని ఆలస్యం చేసినా, అసలు తీసుకోకపోయినా ఏమవుతుంది?
జ. పాపం సంక్రమించి నరకం ప్రాప్తిస్తుంది.

14. ఏఏ లింగాలు ఉన్న ఆలయాలలో చండాధికారం ఉండదు ?
జ. బాణ, సాలగ్రామ, స్పటిక, దేవతా ప్రతిష్ట లింగాలు ఉన్న ఆలయాలు.

15. పుణ్యతీర్థాలు ఎక్కడ ఉంటాయి?
జ. బిల్వ వృక్ష మూలంలో

16. బిల్వవృక్ష మొదట్లో దీపాల వరస పెడితే ఏమి ఫలం?
జ. తత్త్వజ్ఞాన సాధనము, ఐశ్వర్య హేతువు.

17. బ్రాహ్మణుడికి బిల్వవృక్షం మొదట్లో భోజనం పెడితే ఫలితం ఏమిటి ?
జ. కోటి విప్రులకు భోజనం పెట్టినట్లు.

18. పంచ బిల్వములు అనగా ఏవి?
జ. మారేడు, తులసి, వావిలి, నిమ్మ, అమల (ఉసిరి).

19. శివనామస్మరణ ఎప్పుడు ఎలా చెయ్యాలి?
జ. సర్వకాల సర్వావస్థల యందు చెయ్యవచ్చు.

20. ఎన్ని జన్మల పుణ్యం ఉంటే శివభక్తి కలుగుతుంది?
జ. కోటిజన్మల పుణ్యం.

21. శివభక్తి కలిగినవాడికి అది ఎన్నో జన్మ?
జ. ఆఖరి జన్మ.

22. శివ భక్తుల చెంతకు ఎవరు రారు?
జ. యమకింకరులు.

23. త్రిశూలం లాంటి శివనామాలు ఏవి?
జ. శంభు, శంకర, శివ

24. శంభు పదానికి అర్థం ఏమిటి?
జ. శం, సుఖము, శుభం ఆధారస్థానం.

25. శంకర పదానికి అర్థం ఏమిటి?
జ. శాంతి కలిగించువాడు.

26. శివ పదానికి అర్థం ఏమిటి?
జ. శుభం.

27. శివుడికి ఉన్న షడైశ్వర్యములు ఏవి?
జ. సర్వజ్ఞత, నిత్యతృప్తి, అనాది బోధ, స్వతంత్రత, నిత్య అలుప్త శక్తి /పరిపూర్ణత, అనంతత

## 12. భస్మధారణ మరియు భస్మవిశిష్టత

1. భస్మం ఎన్నిరకాలు? అవి ఏవి?
జ. భస్మం మూడు రకములు .అవి ఒకటి లౌకికాగ్ని రెండు వైదికాగ్ని మూడు శివాగ్ని

2. ధారణకు ఎటువంటి భస్మం శ్రేష్టం?
జ. గోమయంతో చేసిన భస్మం

3. భస్మ ధారణ చేసేటపుడు పఠించాల్సిన మంత్రం ఏది?
జ. ఈశానతే తత్పురుష నమో ఘోరయతే సదా
వామదేవ నమస్తుభ్యం సద్యోజాతాయవై నమః

4. భస్మం అంటే అర్ధం ఏమిటి?
జ. భస్మం అంటే ఐశ్వర్యం తేజస్సు

5. భస్మాన్ని ఎలా ధరించాలి?
జ. త్రిపుండ్రాలుగా ధరించాలి

6. భస్మాన్ని ఎవరు ఏ విధంగా ధరించాలి?
జ. మగవారు కనుబొమలు దాటకుండా ఆడవారు ముంగురులు దాటకుండా ధరించాలి

7. భస్మ ధారణవల్ల ఉపయోగం ఏమిటి?
జ. భస్మ ధారణ వల్ల సర్వ పాపాలు తొలగిపోతాయి

8. త్రిపుండ్రంలో ఎంత మంది దేవతలు వుంటారు?
జ. ఒక్కొక్క రేఖకి తొమ్మిది మంది చొప్పున ఇరవై ఏడు మంది దేవతలు వుంటారు

9. భస్మం ఎక్కడ ధరించాలి?
జ. శిరస్సు, లలాటం, కంఠం, రెండు భుజస్కందములు,రెండు భుజములు, రెండు మోచేతులు, రెండు మణికట్లు, హృదయం, నాభి, రెండు పార్శ్వములు మరియు వెనుక భాగం.

10. త్రిపుండ్రం లో వున్నదేవతలకు అధిదేవతలు ఎవరు?
జ. అశ్విని దేవతలు, శివుడు, శక్తి, రుద్రుడు, ఈశానుడు, నారదుడు, వామ, జ్యేష్ఠ, రౌద్ర మొదలగు పదహారుమంది అధిదేవతలు

11. పరిహారం లేని 3 పాపములు ఏవి?
జ. శివ ద్రవ్యాపహరణ, శివ నింద, శివ ధర్మ/భక్త నింద

## 13. రుద్రాక్ష మహిమ

1. ఎవరి శరీరం త్రివేణి సంగమం తో సమానం?
జ. నాలుక పైన శివ నామం, లలాటం ఇత్యాది స్థానాల్లో భస్మ ధారణ, శరీరం పై రుద్రాక్ష ధారణ చేసిన వాడి శరీరం

2. రుద్రాక్షకు ఆ పేరు ఎలా వచ్చింది?
జ. రుద్రుని అక్షాల నుండి తపోజనిత మైన జలము భూమి మీద పడి వృక్ష మైన కారణం గా

3. రుద్రాక్ష ప్రధానం గా ఎక్కడ లభిస్తుంది?
జ. గౌడ దేశం లో మధుర, అయోధ్య, లంక, మలయ, సహ్య పర్వతముల యందు, కాశీ ఇంకా మరి పది స్థానాల్లో

4. రుద్రాక్ష ఏ ఏ వర్ణాల్లో ఉంటుంది?
జ. శ్వేత, రక్త, పీత, కృష్ణ రంగులలో

5. అతి ఎక్కువగా దొరికే రుద్రాక్ష ఏది?
జ. పంచముఖ రుద్రాక్ష

6. ఎలాంటి రుద్రాక్ష ధరించాలి?
జ. సమాన పరిమాణం కలవి, మృదు స్పర్శ కలవి, బల మైనవి, పెద్దవి, ముల్లులా పైకి కనిపించేవి

7. ఎలాంటి రుద్రాక్ష ధరిస్తే శ్రేష్ఠం?
జ. తనంతట తాను రంధ్రం యైన రుద్రాక్ష

8. రుద్రాక్ష ధారణకు ప్రధాన నియమాలు ఏమిటి?
జ. అశౌచం, అనాచారం, దురాచారం కూడదు

9. రుద్రాక్ష ధరించిన వారు ఏమి భుజించరాదు?
జ. మధ్యం, మాంసం, వెల్లుల్లి, నీరుల్లి, మునగ కూర, పుట్టగొడుగు

10. రుద్రాక్ష గురించి శివుడు పార్వతీ దేవి తో చెప్పిన వాక్కు ఏమిటి?
జ. రుద్రాక్ష తో చేసిన జపం కోటి గుణితం, ధారణ దశ కోటి పుణ్యం, యావత్ జీవితం ధరిస్తే అకాలమరణం ఆ జీవిని బాధించదు

11. ఎలాంటి రూపాన్ని ధ్యానిస్తూ శివ పూజను చేయాలి?
జ. పంచ వక్త్రంతో, దశ భుజాలతో, త్రినేత్రంతో, వృషభ ధ్వజంతో, కర్పూర గౌరంతో, దివ్యాన్గాలతో, చంద్రమౌళితో, జటాజూటం ధరించి, గజ చర్మాన్ని వస్త్రంగా, వ్యాఘ్ర చర్మాన్ని ఉత్తరీయంగ ధరించి, శరీరం నిండా దివ్య సర్పాలతో పినాకాది ఆయుధాలు ధరించి, అష్ట సిద్ధులు, నవ నిధులు ఆయనను చూసి ఆనందంతో నాట్యం చేస్తూ ఉంటే, సర్వ దేవతలు ఋషులు ఆయనను చూసి జయ జయ అంటున్న రూపాన్ని

12. ఏ పువ్వులు శివ పూజ కు శ్రేష్ఠము?
జ. దర్భ లు, ఉమ్మెత్త పువ్వులు, మందారాలు, తులసి పత్రములు, బిల్వ పత్రములు, తుమ్మి

13. శివ పూజ లో దేనిని ఆత్మయజ్ఞం అంటారు?
జ. నమస్కారాన్ని

14. ఏ పువ్వు శివ పూజకు కూడదు?
జ. మొగలి, సంపెంగ

15. శివుని అత్యంత ప్రీతికరమైన అభిషేకం ఏమిటి?
జ. ధారా పూజ. మంత్రం పూర్తయ్యే వరకు చెరకు రసం, ఆవు పాలు, జలం తో అఖండ ధార తో చెయ్యటం

16. దేవాలయాలలో అఖండ జల ధార ఏ మాసం లో శ్రేష్టం?
జ. వైశాఖ మాసం లో

17. శివ పూజ లో ఎలాంటి మూర్తిని పూజించటం శ్రేష్టం?
జ. సోమాస్కంద మూర్తి ని. అమ్మ వారు, అయ్యా వారు, సుబ్రహ్మణ్యుడు ఉన్న మూర్తి.



## 14. నమస్కారములు

1. శివ ధర్మములలో అన్ని ఉపచారములు చేసిన తరువాత చేయవలసిన చిట్ట చివరి ఉపచారము ఏమి?
జ. నమస్కారము

2. నమస్కారంలో ఎన్ని ముద్రలు ఉన్నాయి?
జ. 1 ముకుళిత 2. అంజలి

౩. ప్రణవం అంటే ఏమిటి?
జ. దేవతని ఆహ్వానించి ఆవహింపచేసే శక్తిని ప్రణవం అని అంటారు.

4. వేదంలో ఎన్ని ప్రణవాలు చెప్పబడ్డాయి అవి ఏవి?
జ. వేదం 5 ప్రణవాల గురించి చెప్పింది.
1)ఓంకారం , 2)స్వాహాకారం 3) స్వధాకారం 4) వషట్కారము 5) నమస్కారం.

5. నమస్కారములు ఎన్ని రకాలు?
జ. సాష్టాంగ నమస్కారము, ప్రదక్షిణ నమస్కారము.

6. ప్రదక్షిణ నమస్కారములో ఎన్ని రకములు ఉన్నాయి?
జ. 1 ఆత్మప్రదక్షిణ 2 ఆలయప్రదక్షిణ.

# 15. పంచాక్షరీ వివరణ

1. కృష్ణుడు పంచాక్షరీ మహత్యం గురించి అడిగితే ఉపమన్యు ఏమని సమాధానం ఇచ్చాడు?
జ. కోటి సంవత్సరములు ఇచ్చినా నేను చెప్పలేను అన్నాడు.

2. నిగమము, ఆగమములు అని వేటిని అంటారు?
జ. వేదాన్ని నిగమము, మంత్రశాస్త్రాన్నీ ఆగమము.

3. నమః శివాయలో సూక్ష్మ రూపంలో ఉన్న పంచ బ్రహ్మల పేర్లేమిటి?
జ. ఈశాన, తత్పురుష, అఘోర, వామదేవ, సద్యోజాత.

4. విశ్వసారమంతా ఎందులో ఉంది?
జ. పంచభూత, పంచప్రాణ, పంచతన్మాత్రలతో కూడిన సర్వ ప్రపంచ సారం పంచాక్షరీలో ఉంది.

5. ఓంకారం లో ఉన్న 5 ప్రధాన భాగాలు ఏవి?
జ. అకారము, మకారము, ఉకారము, బిందు, నాదములు.

6. సూక్ష్మ ప్రణవం, స్థూల ప్రణవం అని వేటిని అంటారు?
జ. ఓంకారం : సూక్ష్మ ప్రణవం, నమః శివాయ (పంచాక్షరి) : స్థూలప్రణవం.

7. శివుడు ఎలాంటి వాడు?
జ. ఆదిమధ్యాంతములు లేని వాడు, స్వభావతః నిర్మలుడు, ప్రభువు,
సర్వజ్ఞుడు- సర్వము తెలిసినవాడు, పంచాక్షరీ నామధేయుడు.

8. శివుడు పార్వతితో సృష్టి ఎలామొదలవుతుందని చెప్పాడు?
జ. నేను (శివుడు) ప్రణవ స్వరూపంగా కనిపించి నా పంచముఖాలతో బ్రహ్మకి పంచాక్షరిని ఉపదేశిస్తాను. అప్పుడు శబ్ద ప్రపంచం బ్రహ్మ శిరస్సులోకి ప్రవేశించి వేదవిద్యలు లోకంలోకి వస్తాయి.

9. పంచాక్షరికి ఉన్న ఋషి ఎవరు? పంచాక్షరిలో ఉన్న ఒక్కొక్క అక్షరానికి ఉన్న ఋషులెవరు?
జ. వామ దేవుడు. 1) గౌతముడు 2) అత్రి 3) విశ్వామిత్రుడు 4) ఆంగిరసుడు 5)భరద్వాజుడు.

10. పంచాక్షరికి ఉన్న పేర్లేంటి?
జ. సిద్ధమంత్రము, సాధ్యమంత్రము, సుసిద్ధమంత్రము.

11. పంచాక్షరిలో ఉన్న 5 ఛందః శక్తులు ఏవి?
జ. గాయత్రి, త్రిష్టుప్పు, అనుష్టుప్పు, బృహష్టుప్పు, విరాట్.

12. పంచాక్షరిలో ఉన్న దేవతలు?
జ. ఇంద్రుడు, రుద్రుడు, హరి, బ్రహ్మ, స్కందుడు.

13. మంత్రోపదేశానికి కావలసినవి ఏమిటి?
జ. ఆజ్ఞ, క్రియ, శ్రద్ధ, దక్షిణ.

14. సూర్యమండలాన్ని భావిస్తూ మంత్రజపం చేస్తే ఫలం ఏమిటి?
జ. అత్యుత్కృష్ట ఫలం లభిస్తుంది. మరణానంతరము పరమేశ్వరుడిలో లీనమైపోతారు.

15. మానవ సంబంధాలు చక్కగా ఉండాలంటే కావలసిన 4 లక్షణాలు ఏమిటి?
జ.

i. మైత్రి - సమాన స్థాయి వారితో స్నేహముగా ఉండుట
ii. ముదిత - ఎక్కువ స్థాయి ఉన్నవాళ్ళని చూసి ఆనందించడం
iii. కరుణ - తక్కువ స్థాయి వున్నవాళ్ళతో కరుణతో ఉండుట
iv. ఉపేక్ష - శతృవులను పట్టించి కోకుండా ఉండుట

## 16. అమృత ధర్మమైన భక్తి

1. భక్తి అనగా ఏమిటి?
జ. ప్రాపంచిక విషయాలు నుండి మనస్సు ను పరమాత్మ వైపు తిప్పుట భక్తి.

2. జీవుడిని సంసారం నుండి దాటించే తత్త్వం ఏమిటి?
జ. పరతత్త్వమైన విజ్ఞానం

3. పరతత్త్వం అర్థం చేసుకున్నవాడి స్థితి ఏమిటి?
జ. సోహం /అహం
బ్రహ్మాస్మి /సర్వం వాసుదేవం/సర్వం శివమయం

4. నాలుగు విధాల భక్తి ఏమిటి?
జ. తామస భక్తి, రాజస భక్తి, సాత్విక భక్తి, నిర్గుణ భక్తి

5. సాత్విక భక్తి ఏమిటి?
జ. ధార్మిక కోరికలు కలిగి అన్ని ఈశ్వరార్పణం కోసం చేయటం.

6. మన్మధుడు శివుడు పై ప్రయోగించిన 5 బాణముల యొక్క ప్రతీక ఏమిటి?
జ. పరమాత్మని శబ్ద, స్పర్శ, రూప, రస, గంధముల వల్ల లోబరచుకోలేము. ఇవియే మన్మధుని బాణములు. కేవలము నమ: శివాయ మంత్రము వలన మాత్రమే గెలుచుకోగలము.

## 17. పర తత్త్వమైన మోక్షం & పశుపతి నాయనారు

1. నవాంగ భక్తి ఎన్ని విధములు అవి ఏమిటి?
జ. నవాంగ భక్తి 9 విధములు అవి: శ్రవణం, కీర్తనం, స్మరణ భక్తి, సేవనం, దాస్యం, అర్చన, వందనం, సఖ్యం, ఆత్మార్పణ.


2. సఖ్య భక్తి కలిగినవాడు ఎలా ఉంటాడు?
జ. నాకు శివుడు స్నేహితుడు ఆయన్ని నమ్ముకున్నాను కాబట్టి నాకు జరిగేదంతా మంచే అనుకుంటాడు. విశ్వాసం సఖ్య లక్షణం.

3. సేవనం అనగా ఏమిటి ?
జ. సేవనం అనగా అనుకులాచారణ. ఎటువంటి పనులు చేస్తే భగవంతుడు మనకి దూరం అవ్వడో, ఎటువంటి పనులు చేస్తే ఆయన కి దగ్గరగా ఉంటామో అటువంటి పనులు చెయ్యడం సేవనం

5. మహా సాధన లో మొదటిది, ప్రధానమైనది ఏది?
జ. శ్రవణం

6. ఏ మూడు మరణ పర్యంతం చెయ్యాలి?
జ. వేదాంత శ్రవణం, గురు సేవ, ఈశ్వర ఆరాధన

7. నవాంగ భక్తి వివరణ లో ఏ భక్తులు జ్ఞానం లేకపోయినా శివుని మీద ప్రేమ ఉంటే మోక్షం పొందవచ్చు అని నేర్పారు?
జ. రుద్ర పశుపతి, కన్నప్ప, గజ్జ మహా దేవి.






## 18. ఉపమన్యు చరిత్ర

1. ఉపమన్యు మహర్షి కథ ఎవరు ఎవరికి చెప్పారు?
జ. సనత్కుమార స్వామి వ్యాసదేవునికి చెప్పిన కథ.

2. ఉపమన్యు ఎవరి కుమారుడు?
జ. వ్యాఘ్రపాదుడనే మహర్షి కుమారుడు

3. ఉపమన్యు తపస్సు ఎక్కడ చేశాడు?
జ. హిమవత్పర్వతం మీద

4. తపస్సు చేస్తున్న ఉపమన్యుడికి శివుడు ఏ రూపంలో ముందు దర్శనమిచ్చాడు?
జ. ఇంద్రుడు

5. ఉపమన్యుడి సోదరుని పేరేమిటి?
జ. ధౌమ్యుడు

6. ఉపమన్యుని తల్లి ఇచ్చిన భస్మము ఏ హోమంలోనిది?
జ. విరజా హోమము

7. ఉపమన్యు వృత్తాంత శ్రవణ ఫలితము ఏమిటి?
జ. ఉపమన్య వృత్తాంత శ్రవణము ఫలితము సర్వపాపహరణము.

8. ఉపమన్యు కథ యొక్క నీతి ఏమిటి?
జ. మనము పూర్వజన్మలో శివునికి, విష్ణువుకి ఇచ్చినవే మనకి దక్కుతాయిట.
(ఇదే పెట్టి పుట్టడం అంటే).

9. శివుని గురించి చెప్పగలిగేవారు ఎవరు?
జ. కుమార స్వామి, నందీశ్వరుడు, ఉపమన్యు.

10. ఉపమన్యు దేనికోసం తపస్సుచేశారు?
జ. పాలకోసం.

## 19. మూర్తులు ఎందుకు /సాధారణ శివారాధన

1. బ్రహ్మం ని ఆరాధించే విధానములు ఏమిటి?
జ. మూర్తం- మూర్తి రూపంతో
అమూర్తం-మూర్తి లేకుండా నిరాకారముగా ఆరాధించడం.

2. మూర్తులు ఎన్ని రకములు, వాటి పేరులు ఏమి?
జ. మూర్తులు 3 రకములు. యోగ మూర్తి, భోగ మూర్తి, ఉగ్ర మూర్తి

3. శివ మరియు విష్ణువుల యోగ, భోగ, ఉగ్ర మూర్తి స్వరూపాల నామాలను(కనీసం ఒక నామమును ) తెలుపుడు?
జ. శివుని స్వరూపాలు:
యోగ మూర్తి: దక్షిణామూర్తి
భోగ మూర్తి: శివ పరివారం
ఉగ్ర మూర్తి: వీర భద్ర
విష్ణువు స్వరూపాలు:
యోగ మూర్తి: హయగ్రీవ
భోగ మూర్తి: లక్ష్మి సమేత శ్రీమన్నారాయణుడు
ఉగ్ర మూర్తి: నరసింహ

4. ఉగ్రరూప మూర్తి స్వరూపాన్ని పరమాత్మయే ఎందుకు ధరించారు?
జ. భక్తుల రక్షణార్థం పరమాత్మ ఉగ్ర మూర్తి స్వరూపాన్ని ధరించారు.

5. శివుని యొక్క త్రినేత్రాలను వీటిలోని సరిసమానంగా పోల్చబడినవి?
జ. అగ్ని, సూర్యుడు మరియు చంద్రుడు.

6. శివుని యొక్క సూర్య నేత్రం విశేషత ఏమి?
జ. సూర్య నేత్రం ద్వారా భక్తులకు జ్ఞాన మరియు భోగం ప్రసాదించబడును.

7. శివుని యొక్క చంద్ర నేత్రం విశేషత ఏమిటి?
జ. చంద్ర నేత్రం ద్వారా భక్తులకు శాశ్వత శాంతి మరియు ఆనందం అందుచున్నవి.

8. ఎనిమిది దివ్య నాగకులముల నామాలను తెలుపుడు?
జ. అనంత, వాసుకి, తక్షక, కర్కోటక, శంఖ, కుళిక, పద్మ, మహాపద్మ.

9. లయకారకునిచే ఎన్ని రకముల "లయములు" జరుపబడుతున్నవి? వాని పేరులు ఏమి?
జ. లయములు మూడు రకములు. నిత్య లయము, మహా లయము, మరియు ఆత్యంతిక లయము.



## 20. దక్షిణామూర్తి స్వరూపం

1. దక్షణామూర్తి యొక్క అర్థం ఏమిటి ?
జ. సర్వ సమర్థత / దక్షత కలిగినవాడు, దక్షిణ దిక్కు వైపు అభిముఖముగా వున్నవాడు, భక్తుల యొక్క అజ్ఞానము తొలిగించే వాడు.

2. బ్రహ్మ దేవునికి వేదములు ఇచ్చినది ఎవరు?
జ. దక్షిణామూర్తి

3. దక్షిణామూర్తి కి ఎన్ని స్వరూపములు వున్నాయి?
జ. 32

4. దక్షిణామూర్తి రూపం ఎలా ఉంటుంది?
జ. 4 చేతులు, 3 కళ్ళు, నీలకంఠం, పాములు, చిన్ముద్ర, పుస్తకం, అక్షరమాల, అమృతకలశం, ఢమరుకం, జటాజూటములతో వున్నాడు. ఒక కాలుతో రాక్షసుణ్ణి తొక్కుతూ వున్నాడు.

5. లక్ష్మి దక్షిణామూర్తి ఏమి ప్రసాదిస్తాడు?
జ. ఐశ్వర్యము తో పాటు జ్ఞానము ప్రసాదిస్తాడు.

6. చింతామణి దక్షిణామూర్తి ఏమి ప్రసాదిస్తాడు?
జ. కోరికలు తీరుస్తూ జ్ఞానము ప్రసాదిస్తాడు.

7. జీవ బ్రహ్మ ఐక్యం ఎప్పుడు జరుగుతుంది?
జ. జీవుడు జగత్తుతో ఉండకుండా బ్రహ్మముతో కలిసినపుడు జరుగుతుంది.

8. చిన్ముద్ర దేనికి సంకేతం?
జ. (1 ) ఏకాగ్రత ( 2)జీవాత్మ పరమాత్మ తో ఐక్యంఅనగా మన నామ రూపం ( ప్రపంచం ) నుండి వీడి పరమ సత్యమైన అస్థి ,భాతి, ప్రియం ను ( పరమాత్మ) తెలుసుకొనుట .

9. వీణ దేనికి సంకేతం?
జ. అక్షర శక్తికి.

10. వటవృక్షం దేనికి సంకేతం?
జ. జ్ఞానం, విద్య దాని యొక్క కొమ్మలు, విశ్వానికి విశ్వేశ్వరుడు మూలము.

11. పరమ మంత్ర సామ్రాట్ ఏది?
జ. శివాయ గురవే నమః

12. దక్షిణామూర్తి కుడి పాదం క్రింద వున్న రాక్షసుడి  పేరు ఏమిటి?
జ. అపస్మార.  స్పృహ లేకుండా ఏది సత్యం అది తెలుసుకోలేక పోవడము

## 21. శివ స్వరూపాల వివరణ



శ్రీ ఆదికిరాత మూర్తి

1. దాక్షిణ్యము అనగా ఏమిటి?
జ. ఏ దయ చూపిస్తే మళ్ళీ ఏడుపు రాదో అది దాక్షిణ్యము.

2. క్షేత్రములు ఏ విధంగా విభజించబడ్డాయి?
జ. జ్ఞాన క్షేత్రములు, ఐశ్వర్య క్షేత్రములు, ఆరోగ్య క్షేత్రములు

3. ఆదికిరాత స్వామిని ఏ వేళ లో పూజించాలి?
జ. మధ్యాహ్న వేళలో

4. ఆదికిరాత స్వామిని దేనికి పూజించాలి?
జ. శత్రు వినాశనం

5. మన్మథుడు మొదటి బాణం ఎవరి మీద ప్రయోగించాడు? ఆ బాణం పేరు?
జ. బ్రహ్మ మీద, బాణం పేరు సమ్మోహిత

6. బ్రహ్మ సంధ్యా దేవి ని లోబరుచుకోవడానికి ఏ రూపం దాల్చాడు?
జ. లేడి రూపం

7. శివుడు ఆదికిరాత స్వామి రూపం ఎందుకు దాల్చాడు?
జ. మృగ ప్రవృత్తిని అంతము చెయ్యడానికి

8. ఆదికిరాత స్వామి యొక్క రూపము ఎలా ఉంటుంది?
జ. వేటగాడు

9. సంధ్యా దేవి ఏ మహర్షి యజ్ఞ కుండములో దూకి ఆహుతి అవుతుంది?
జ. మహర్షి మేధాతిథి

10. సంధ్యా దేవి తిరిగి ఎవరిగా జన్మిస్తుంది?
జ. అరుంధతి దేవి

12. మార్గబంధు మూర్తి ని దేనికి పూజిస్తారు?
జ. క్షేమమైన ప్రయాణముల కోసం

13. కిరాత స్వరూపం తో స్వామి భారతంలో ఎవరిని అనుగ్రహించారు?
జ. అర్జునుడిని

14. పార్వతీ పరమేశ్వరులకు అభిన్నత చూపించే మూర్తి ఏది?
జ. అర్ధనారీశ్వర మూర్తి

15. శివపరివారం లో ఎవరు, యోగపరం గా మూలాధార శక్తి జాగృతి కలగడానికి సంకేతం?
జ. గణపతి

16. మృత్యుంజయ మూర్తి లో మృగీ ముద్ర, అక్ష మాల దేనికి సంకేతాలు?
జ. మృగీ ముద్ర మనోనిగ్రహానికి, అక్ష మాల జ్ఞానానికి




## 22. శైవ సిద్ధాంతాలు, తెలుగు భాష గొప్పతనం, పాశుపత యోగం

1. పశువులు అనగా ఎవరు?
జ. పాశం తో బంధింపబడినవి అన్నీ పశువులే

2. జ్ఞానము అంటే ఏమని పరమశివుడు పార్వతీ దేవికి చెప్పారు?
జ. పశువు, పాశం మరియు పతి గురించి తెలుసుకోవడమే

3. పాశుపతం అనగా ఏమిటి?
జ. పశువులమైన మనం పాశం తో బంధింపబడ్డాం అని గ్రహించి పశుపతిని శరణు వేడడం.

4. ఏవైనా 3 శైవ సిద్ధాంతాల పేరులు?
జ. కాశ్మీర శైవ సిద్ధాంతం, వీర శైవం, మిశ్ర శైవం

5. ఆంధ్రులు పాటించే శైవ సిద్ధాంతం ఏది?
జ. మిశ్ర శైవం (అద్వైతం/స్మార్తం)

6. పాశుపత యోగానికి ప్రయత్నిస్తున్న 6000 ఋషులకి శివుడి 8 నామాలు ఉపదేశించినది ఎవరు?
జ. వాయుదేవుడు

7. పాశుపత యోగనికి చెప్పబడిన నామాష్టక యోగం చేసేటప్పుడు శివుడి ఏ మూర్తి ని ధ్యానించాలి?
జ. అర్ధనారీశ్వర మూర్తి

8. ఏ ఇద్దరు తెలుగు కవులకి సాక్షాత్తు భగవంతుడు కనిపించి వారి కవితలని అంకితం అడిగారు?
జ. తిక్కనామాత్యులు, కూచిమంచి తిమ్మకవి

9. సృష్టి కార్యాల్లో తిరోధాన కృత్యం చేసే శివ స్వరూపం ఏది?
జ. మహేశ్వరుడు

10. సృష్టి కార్యాల్లో అనుగ్రహ కృత్యం చేసే శివ స్వరూపం ఏది?
జ. సదాశివుడు (శివుడు)


11. ఆది శంకర భగవత్పాదులవారికి ఇష్టమైన శివనామం ఏది?
జ. పశుపతి

## 23. అష్టమూర్తితత్త్వము

1. అష్టమూర్తి ఉపాసన అంటే ఎమిటి?
జ. విశ్వమే విశ్వేశ్వరుని రూపం లో భావించి ఆరాధిస్తే,విశ్వం విశ్వేశరుని గా దర్శనమిస్తుంది.అదే అష్టమూర్తి ఉపాసన.

2. విశ్వం లోనే కాకుండా ప్రతి వ్యక్తి లోను కనిపించే ఎనిమిది అంశాలు ఏవి?
జ. భూమి, నీరు,అగ్ని,వాయువు, ఆకాశము, సూర్యుడు ( బుద్ధి, చూపు ) చంద్రుడు (మనస్సు ) నేను అనే (అహకారం ) అంతఃకరణ చైతన్యమే జీవుడు.

౩. ఈ ఎనిమిది శివర్రుపాలుగా పోల్చుకోవడం ఎలా?
జ. శర్వాయ క్షితి మూర్తయే నమః ( భూమిగా ఉన్నా శివరూపం, శర్వ)
భవాయ జల మూర్తయేనమః (నీరుగా ఉన్న శివరూపం, భవ )
రుద్రాయ అగ్ని మూర్తయే నమః ( అగ్నిగా ఉన్న శివరూపం,రుద్ర)
ఉగ్రాయ వాయు మూర్తయే నమః (గాలిగా ఉన్న శివరూపం, ఉగ్ర )
భీమాయ ఆకాశ మూర్తయే నమః ( ఆకాశంగా ఉన్న శివరూపం,భీమ)
ఈశానాయ సూర్య మూర్తయే నమః ( సూర్యునిగా ఉన్న శివరూపం,ఈశాన )
మహాదేవాయ చంద్ర మూర్తయే నమః (చంద్రుని గా ఉన్న శివరూపం, మహాదేవ)
పశుపతయే యజమాన మూర్తయే నమః (క్షేత్రజ్ఞుని గా ఉన్న శివరూపం, పశుపతి).



## 24. నటరాజ స్వామి తత్త్వం

1. ప్రదోషం అంటే ఏమిటి?
జ. ప్రదోషం అంటే రాత్రికి మొదటి దశ. రాత్రికి ముఖం లాంటిది. సంధ్యా కాలం కింద భావించ వచ్చు.

2. ప్రదోషాలు ఎన్ని రకాలు? అవి ఏమిటి?
జ. ప్రదోషాలు నాలుగు రకాలు.
a. నిత్య ప్రదోషం - ప్రతి రోజ సాయం సంధ్యా కాలం
b. పక్ష ప్రదోషం - పూర్ణిమ ముందు త్రయోదశి సాయం సంధ్యా కాలం
c. మాస ప్రదోషం - అమావాస్య ముందు త్రయోదశి సాయం సంధ్యా కాలం
d. మహా ప్రదోషం - మహా శివ రాత్రి సాయం సంధ్యా కాలం

3. శ్రావణ మాసానికి మరో పేరు ఏమిటి?
జ. నభో మాసం

4. మహా శివ రాత్రికి ఉన్నంత శక్తి ఏ రోజుకు ఉన్నది?
జ. శ్రావణ సోమవారానికి

5. శివుడి నాట్య సభకి అధ్యక్షులు ఎవరు?
జ. శివుడి నాట్య సభకి అమ్మవారు అధ్యక్షురాలు

6. పరమేశ్వర నాట్యానికి నట్టువాంగం ఎవరు?
జ. సరస్వతి దేవి - వీణ
ఇంద్రుడు - వేణువు
బ్రహ్మ దేవుడు - తాళం
లక్ష్మి దేవి - గానం
నారాయణుడు - మృదంగం

7. శివ నాట్య సభలు ఎన్ని? ఎక్కడ వున్నాయి?
జ. శివ నాట్య సభలు ఏడు
అద్రి సభ - కైలాసం
చిత్ సభ - చిదంబరం
రత్న సభ - తిరువళంగాడ్
రజత సభ - మధురై
తామ్ర సభ - తిరునల్వేలి
చిత్ర సభ - కృత్తాళం
కనక సభ - చిదంబరం

8. రజత సభ (మధురై) ప్రత్యేకత ఏమిటి?
జ. శివుడు మధ్యాహ్న (ప్రదోషంలో కాదు) కాలంలో నాట్యం చేస్తాడు.

9. శివుడి నాట్యానికి తాండవం అని పేరు ఎలా వచ్చింది?
జ. శివుడి నాట్యాన్ని ప్రమధ గణాలలో ఒకరైన 'తండు' నేర్చుకొని వ్యాపింప చేయటం వలన తాండవం అంటారు.

10. నవ రసాలు ఏమిటి?
జ. శృంగార, హాస్య, భీబత్స, భయానక, రౌద్ర, వీర, అద్భుత, కరుణ, శాంత

11. అమ్మ వారి నాట్యాన్ని ఏమంటారు?
జ. అమ్మ వారి నాట్యాన్ని లాస్యం అంటారు

12. శివ నాట్యము ఎక్కడ వున్నది?
జ. శివ నాట్యము ప్రతి అణువులో ఉన్నది. శివ నాట్యము బ్రహ్మాండంములో ఉన్నది.

13. శివ నాట్యము అంటే ఏమిటి? శివ నాట్యమును ఎలా దర్శించాలి?
జ. శివ నాట్యము అంటే తాండవ లాస్య సమ్మేళనము. ఈ సమ్మేళనంలో శివ, శక్తులు ఉభయులూ ఉన్నారు. అదే దర్శించవలసిన విధానము.



## 25. నటరాజ స్వామి గురుంచి శాస్త్రవేత్తల అనుభవాలు

1. ఏ గ్రంధం లో 7 రకాల తాండవలు గురించి వివరించ బడ్డాయి?
జ. శివ తత్త్వ నిధి.

2. నటరాజు పాదాలవద్ద అదిమి ఉంచిన రాక్షసుడి పేరు ఏమిటి?
జ. అపస్మారుడు.

3. నటరాజ స్వామి నాట్యాలు ఎన్ని రకాలుగా చెప్పబడ్డాయి?
జ. 11 రకాలు.

4. తిరువాయూర్ లో జరిగిన శివ తాండవం పేరు ఏమిటి?
జ. అజపా తాండవం.

5. శివుడు నుంచుంటే ఒక పేరుతో కూర్చుంటే ఒక పేరు తో పిలుస్తారు అవి ఏమిటి?
జ. నటరాజు మరియు దక్షిణామూర్తి.

6. ఏ అమెరికన్ సైంటిస్ట్ నటరాజు గురించి రీసెర్చ్ చేసి " ప్రతీ అణువులో కదిలే చైతన్య నర్తనమే శివ తాండవం "అని చెప్పారు?
జ: Fritjof Capra

7. ఏ ఉపనిషత్ లో స్వామి కదులుతున్నాడు మరియు కదలటంలేదు కూడా అని చెప్పారు "తత్జేతి, తన్నైజతి, తత్ దూరే " అని చెప్పారు?
జ. ఈశావాస ఉపనిషత్తు.

8. నాట్య శాస్త్రం లో ఎన్ని రకాల అభినయాలు ఉన్నాయి? అవి ఏమిటి?
జ. 4 - ఆంగికం,ఆహార్యం, వాచికం మరియు సాత్వికం.

9. ఏ సైంటిస్ట్ తన పుస్తకం లో" " Siva's dance is nothing but energy dance in every subatomic matter " అని నటరాజు గూర్చి వివరించారు?
జ. కెన్నెత్ ఫోర్డ్ (Kenneth Ford).

10. తిరోధాన మరియు అనుగ్రహ అనే పాదాల వివరణ చెప్పండి?
జ. భగవంతుడి మరిచి ప్రపంచమే జీవితం అనుకోవడం తిరోధానం
ప్రపంచం నించి పరమాత్మా వైపు తిరగడం అనుగ్రహం

11. నటరాజ మూర్తి కి ఎన్ని చేతులు మరియు ఆ చేతులలో ఏమి ఏమి ఉంటాయి?
జ. 4 చేతులు ఒక చేతిలో డమరుకం,ఒక చేతిలో అగ్ని, ఒక చెయ్యి అభయ హస్తం,ఇంకో చెయ్యి డోలా హస్తం.

12. నటరాజ విగ్రహం లో స్వామి కుడి చెవికి మరియు ఎడమ చెవికి అలంకారాలు ఏవి? అది ఏమి తెలియ చేస్తుంది?
జ. కుడి చెవికి మకర కుండలం ఎడమ చెవికి తాటంకము. ఇది స్త్రీ పురుష తత్త్వమును అంటే శివ మరియు శక్తి స్వరూపం అని తెలియ చేస్తుంది.

13. ఏ రష్యన్ నాట్య విద్వాంసురాలు నటరాజు, లయ యొక్క పరిపూర్ణ రూపము అని చెప్పారు?
జ. Berill D Joit.

14. చిదంబరం లో ఉన్న లింగం పేరు ఏమిటి?
జ. ఆకాశ లింగం

15. చిదంబరం లో ఉన్న గోడ(బిత్తి) పై ఏమేమి చెక్కబడి ఉంటాయి?
జ. శ్రీ చక్రం మరియు దహర చక్రము.

16. ఆగమ శాస్త్రం ప్రకారం నటరాజ విగ్రహం ఎన్ని రకాలుగా చెక్కవచ్చు అని స్థపతులు చెప్పారు? అవి ఏవి?
జ. రెండు రకాలు. 1. షట్ కోణం ఆధారంగా 2. శ్రీ చక్రం ఆధారంగా

17. శ్రీ చక్రం లాంటి నటరాజ విగ్రహం ఎలా ఉంటుంది?
జ. శ్రీ చక్రం ఆధారంగా చేసిన నటరాజ విగ్రహం చుట్టూ ఉన్న ఆర్చ్ కి స్వామీ చేతులు తగలకుండా ఉంటాయి

18. ఏ గ్రంధం లో నటరాజు ని ధ్యానం చేస్తూ ఉంటే మోక్షం లభిస్తుంది అని శివుడు చెప్పాడు?
జ. సూత సంహిత.

19. పతంజలి నటరాజు పై రాసిన శివ స్తోత్రం ఏది?
జ. నటేశ నమకం.

20. చిదంబరం లో ఉండే శివుడి పేర్లు ఏమిటి?
జ. శ్రీ మూలనాధుడు మరియు తిరుమూలనాధుడు.

# 26. త్రిపురాసుర సంహారం



1. త్రిపురాసురులు ఎంతమంది వారిపేర్లేమిటి?
జ. ముగ్గురు 1 విద్యున్మాలి 2 కమలాక్షుడు 3 తారకాక్షుడు.

2. త్రిపురాసురుడు ఎవరి గురించి తపస్సు చేసాడు?
జ. బ్రహ్మదేవుడు.

3. త్రిపురాసురులు అడిగిన శాశ్వతత్వమునకు బ్రహ్మ ఏమి సమాధానము ఇచ్చారు? ఎవరు శాశ్వతము?
జ. బ్రహ్మ తాను కాలగమనము యందు పడిపోవును కనుక తను అది అనుగ్రహించలేను అని, కేవలము శివుడు, విష్ణువు మాత్రమే కాలాతీతులు అని వివరించెను.

4. త్రిపురాసురులు కోరికలు మరియు వారి మృత్యువు ఏ విధముగా ఉండవలేనని అడిగిరి?
జ. మూడు నగరములు సర్వసంపదలతో స్వేచ్ఛ విహారములు కలవి. దేవతలని జయించేవి. మరణము మధ్యాహ్న కాలంలో, చంద్రుడు పుష్యమి నక్షత్రములో అభిజిత్ ముహూర్తంలో ఉన్నప్పుడు,మూడు నగరాలూ ఒక్క వరుసలో ఉన్నప్పుడు శివుడు ఒక్క బాణంతో చంపాలి అని అడిగారు.

5. దేవతలూ,అగ్ని శక్తులు ఎందుకు త్రిపురాసురులను ఓడించలేకపోయాయి?
జ. అక్కడ ప్రజలు ధర్మ జీవనాన్ని గడుపుట వలన, స్త్రీలు ధర్మమునకు కట్టుబడి ఉండడం చేత, వారి యందు శాంభవి శక్తి ఉండడం వల్ల.

6. విష్ణువు ఎవరిని త్రిపురాసురులను అంతము చేయటానికి సృష్టించెను? అతను ఏమి చేసెను?
జ. అరిహన్ అనే వానిని గురువు వలే చార్వాక సిద్ధాంతము చెప్పుటకు పంపెను.

7. చార్వాక సిద్ధాంతము ఏమిటి?
జ. భగవంతుడు అనే శక్తి ఏమి లేదు స్వర్గము నరకములు లేవు కేవలము మనిషి శక్తి మాత్రమే గొప్పది అని అని చెప్పే సిద్ధాంతం.

8. విష్ణువు దేవతలకు మునులకు ఏ మంత్రము శివుని కొరకు ఉపదేశించెను ?
జ. శ్రీ శివాయ నమః శుభం శుభం కురు కురు నమః శివాయ శ్రీ.

9. దేవతలు చేసిన రథమునకు చక్రాలు ఏవి?
జ. సూర్య చంద్రులు.

10. రథసారధి  ఎవరు?గుర్రాలు ఏమిటి? దాని తత్వము?
జ. రధసారధి- బ్రహ్మగారు
గుర్రాలు - వేదములు
ఓంకారం -  కొరడా
పగ్గాలు - ఛందస్సు
అనగా వేదములోని మంత్రములు శక్తిమంతం అవ్వాలంటే ఓంకారం జత చేసినప్పుడే

11. బాణము ఎవరు?
జ. విష్ణువు బాణముగా మారెను.

## 27. శివ పదం

1. ధ్యానిస్తే మణిద్వీపానికి, మహాకైలాసానికి, వైకుంఠానికి ఎలా వెళ్ళవచ్చు?
జ. భావనతో, సాధనతో వెళ్ళవచ్చు. నిర్గుణభక్తి తో వెళ్ళవచ్చు.

2. మనం దేనికోసం ప్రార్ధన చెయ్యాలి?
జ. నిర్గుణ భక్తి కోసం

3. మన శరీరంలో మహాకైలాసం ఎక్కడ ఉంటుంది?
జ. సహస్రారంలో

4. మహాకైలాసం ఏ ఆకృతిలో ఉంటుంది?
జ. మేరువు ఆకృతిలో(cone shape) ఉంటుంది

5. మహాకైలాసం ఎన్ని ఆవరణలతో ఉంటుంది?
జ. 14 ఆవరణలు.

6. మణిద్వీపం ఎన్ని ఆవరణలతో ఉంటుంది?
జ. 25 ఆవరణలు

7. మహాకైలాసం యొక్క 14 ఆవరణలు పేర్లు ఏమిటి?
జ. 1.మహోదకం 2.స్వర్ణభూమిక 3.రజతభూమిక 4.ప్రవాళ శిఖరం 5.పద్మరాగ శిఖరం 6.వైడూర్యప్రాకారం 7.పుష్పమణిమయ ప్రాకారం 8.గోమేధిక ప్రాకారం 9.నీలమణి ప్రాకారం 10.గారుత్మత ప్రాకారం 11.ముత్యాల ప్రాకారం 12.స్పటికశిఖర ప్రాకారం 13.వజ్ర ప్రాకారం 14.మహాకైలాస బిందుస్థానము.

8. సమస్త బ్రహ్మాండాలకు వెలుగు, శక్తి ఇచ్చే ప్రాకారమునకు పేరు ఏమిటి?
జ. వజ్ర ప్రాకారము.

9. అంతఃపురి అని ఏ ప్రాకారమునకు పేరు?కారణము ఏమిటి?
జ. వజ్ర ప్రాకారమునకు అంతఃపురి అని పేరు.ఇక్కడ పరమేశ్వరి యొక్క సర్వశక్తులు ఉంటాయి.

10. పరమాత్మ ప్రకాశించే జ్యోతిర్మయమైన భూమిక పేరు?
జ. శివపదము.

11. కార్యలోకములు అని వీటిని అంటారు?
జ. కాలాధీనములైన చతుర్దశ భువనాలను కార్యలోకములు అంటారు.


12. కైలాసములో ఉండే వృషభము ఏమిటి?
జ. తపోరూపమైన వృషభము.

13. పరమాత్మని చేరుకోవడానికి పనికి వచ్చే ధర్మము ఏమిటి?
జ. నాలుగు వేదాలే నాలుగు పాదాలుగా ఉన్న వేద ధర్మము.

14. కైలమ్, కైలాసం అనగా ఏమిటి?
జ. కైలమ్ అంటే ఆనంద సమూహం,కైలాసం అంటే పరమానంద భూమిక.

**ప్రవచనములో వివరించిన మూర్తుల వివరణ (27)**

| **యోగమూర్తి (13)** | **ఉగ్ర మూర్తి (9)** | **భోగ మూర్తి (5)** |
|---|---|---|
| శ్రీ దక్షిణామూర్తి<br>శ్రీ పశుపతి మూర్తి<br>శ్రీ నటరాజ మూర్తి<br>శ్రీ అష్ట మూర్తి<br>శ్రీ అమృతేశ్వర మూర్తి<br>శ్రీ గంగాధర మూర్తి<br>శ్రీ ధ్యాన మూర్తి<br>శ్రీ పంచ ముఖ లింగ మూర్తి<br>శ్రీ శబ్ద బ్రహ్మ స్వరూపం<br>శ్రీ ఏకాదశ ముద్ర<br>శ్రీ ఆదిత్య మూర్తి<br>శ్రీ యజ్ఞేశ్వర మూర్తి<br>శ్రీయోగ మూర్తి | శ్రీ కాల సంహార మూర్తి<br>శ్రీ త్రిపుర సంహార మూర్తి<br>శ్రీ నటరాజ మూర్తి<br>శ్రీ ఆది కిరాత మూర్తి<br>శ్రీ వీరభద్ర మూర్తి<br>శ్రీ మార్గ బంధు మూర్తి<br>శ్రీ కాలభైరవ మూర్తి<br>శ్రీ మహా కాళేశ్వర మూర్తి<br>శ్రీ శరభేశ్వర మూర్తి | శ్రీ అర్ధ నారీశ్వర మూర్తి<br>శ్రీ భిక్షుక మూర్తి<br>శ్రీ సోమాస్కంద మూర్తి<br>శ్రీగజానన షడాననా ఉమా మహేశ్వర మూర్తి<br>శ్రీ హరిహర మూర్తి |



**వాగర్థావివ సంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే**
**జగతః పితరౌ వందే పార్వతిపరమేశ్వరౌ**

తాత్పర్యం: శబ్దం పరమేశ్వరుడు అయితే దాని అర్ధం అమ్మ పార్వతీ దేవి. జగతి కి మాతా పితరులు అయిన పార్వతి పరమేశ్వరులకు వందనములు.

**Contribution from January, February and March 2017 ''Murali''**

| | | | |
|---|---|---|---|
| Sunitha Kaligotla | (NC) | Sirisha Kota | (NC) |
| Satyasri P. Vepa | (NC) | Himabindu Adepu | (NC) |
| Durga Mahavadi | (NC) | Madhu Mahankali | (CA) |
| Padma Vennelakanti | (NC) | Madhuri Vithala Murthy | (NC) |
| Sri Harini Durbaka | (CA) | Anupama | (NC) |
| Rajeswari Pusuluri | (NC) | Shree Vadrevu | (NC) |
| Preethy Balasubramanian | (NC) | Santhi Akella | (CA) |
| Suneetha Kothapalli | (CA) | Swati Burla | (CA) |
| Vidya Tadanki | (CA) | Vasu Marla | (MI) |
| Sailaja Kanchibhotla | (CA) | Venkata P Achanta | (NC) |

**Edited by**

| | |
|---|---|
| Vidya Tadanki | (CA) |
| Preethy Balasubramanian | (NC) |
| Padma Vennelakanti | (NC) |
| Vasu Marla | (MI) |

## సర్వం శ్రీ సాంబసదాశివ చరణారవిందార్పణమస్తు